ENADU

16 JUN 2021

### నేడు మంత్రివర్గ సభ్యుల ప్రమాణస్వీకారం

**యానాం:** పుదుచ్చేరి అసెంబ్లీ సమావేశంలో ఎన్నార్ కాంగ్రెస్, భాజపా మంత్రివర్గ సభ్యుల ప్రమాణస్వీకారం బుధవారం జరుగుతుంది. భాజపాకు మద్దతిస్తున్న యానాం ఇండిపెండెంటు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పుదుచ్చేరి బయల్దేరివెళ్లారు.

### 21 వరకు యానాంలో కర్ఫ్యూ

**యానాం:** కరోనా వ్యాప్తిని అరికట్టడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు విధించిన కర్ఫ్యూ ఈ నెల 21వ తేదీ అర్ధరాత్రి వరకు కొనసాగించనున్నట్లు పరిపాలనాధికారి అమన్‌శర్మ తెలిపారు.

**యానాం:** ఆరోగ్యశాఖ సిబ్బంది వినియోగం కోసం ఇంజినీరింగ్ సెక్షన్ సమకూర్చిన 150 పీపీఈ కిట్లను ప్రజాపనులశాఖ కార్యనిర్వాహక ఇంజినీరు పక్కీర్‌సామి పరిపాలనాధికారి అమన్‌శర్మకు అందజేశారు.

16 JUN 2021

ANDHRA JYOTHI

## నేడు స్పీకర్‌గా సెల్వం ప్రమాణ స్వీకారం

యానాం, జూన్ 15: పుదుచ్చేరిలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు ఖరారైంది. దీంతో స్పీకర్ ఎన్నికకు సంబంధించి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై ఆదేశాలు జారీ చేయడంతో ఎన్‌డీఏ కూటమికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే సెల్వం ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. దీంతో బుధవారం ఉదయం 9.30నిమిషాలకు స్పీకర్‌చే ప్రోటెమ్ స్పీకర్ ప్రమాణ స్వీకరం చేయించనున్నారు. దీనికి తోడు మంత్రుల పేర్లతో కూడిన జాబితాను మరో రెండు రోజుల్లో ముఖ్యమంత్రి రంగసామి లెఫ్టినెంట్ గవర్నర్‌కు అందజేయనున్నారు. దీంతో సోమవారం 21వ తేదీన మంత్రులు ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది.

## కొవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

యానాం, జూన్ 15: యానాం నియోజకవర్గంలో కరోనా కేసుల నేపథ్యంలో కొవిడ్ నిబంధనలు ప్రజలందరూ తప్పనిసరిగా పాటించాలని యానాం పరిపాలనాధికారి అమన్‌శర్మ తెలిపారు. ప్రస్తుతం ఉన్న లాక్‌డౌన్‌ను 21 వరకు అమలు చేస్తామన్నారు. యానాంలో పలు వ్యాపార సముదాయాలకు మధ్యాహ్నం 2గంటల వరకు సడలింపు ఇచ్చారు. బార్లు, రెస్టారెంట్‌లు 50శాతం సిటింగ్‌తో నడుపుకోవచ్చన్నారు.

SAKSHI

16 JUN 2021

16 JUN 2021

## కుటుంబాన్ని ఆదుకోవాలి

యానాం: విశాఖ జిల్లా అనకాపల్లి వద్ద తుమ్మపాల గ్రామం సమీపాన సోమవారం బస్సు ఢీకొని మృతి చెందిన యువకుడు పెయ్యల దుర్గాప్రసాద్ (21) కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామస్తులు మంగళవారం డిమాండ్ చేశారు. దుర్గాప్రసాద్ తండ్రి గతంలోనే చనిపోయాడని, తల్లి, ఇద్దరు చెల్లెళ్లు, తమ్ముడు దుర్గాప్రసాద్ పైనే ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు.

## యానాంలో 21 వరకూ లాక్‌డౌన్

యానాం: నియోజకవర్గంలో ఈ నెల 21వ తేదీ అర్ధరాత్రి వరకూ లాక్‌డౌన్‌ను పొడిగించినట్లు సబ్ డివిజినల్ మెజిస్ట్రేట్, ఆర్ఏఓ అమన్‌శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కొత్త స్పీకర్‌కు ఎమ్మెల్యే అభినందనలు

యానాం: పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్‌గా ఇంబ్లమ్ సెల్వం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన స్పీకర్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపినట్లు యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.

INDIAN EXPRESS

16 JUN 2021

# Yanam PWD Engineers donate PPE

**EXPRESS NEWS SERVICE**
@Yanam

In support of frontline workers fighting against Covid-19, YANAM PWD EE Pakkeersamy donated 150 PPE and other Covid-19 material to the healthcare staff of Yanam GGH on Tuesday.

The material was handed over to healthcare staff in the presence of regional administrator Aman Sharma. AEs PVN Bhaskerrao, P Subbarao, Deputy Director of Health Dr Satyanarayana participated in the event.

Scanned with CamScanner